ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లోకి దూసుకెళ్లిన ఆర్‌సీబీ



# మానేరు జనత®

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శ్రేయోభిలాషులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

18.5.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 21 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



# ప్రచండ భానుడు!

## వచ్చే ఐదు రోజులు భారీ ఉష్ణోగ్రతలు

పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

వడదెబ్బతో 10 మంది మృత్యువాత

నేటినుంచి తీవ్ర వడగాలులు

వాతావరణ శాఖ హెచ్చరిక

తెలంగాణలో ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. కాగా రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అధిక ఎండ తీవ్రతతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.



# స్వీడన్‌లో మోడీ



స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని క్రిస్టర్సన్

మోడీ విమానానికి ఎస్కార్టుగా గ్రిపెన్ యుద్ధ విమానాలు భారత్-స్వీడన్ మైత్రి బలోపేతం

సోషల్ మీడియాలో ప్రధాని మోడీ పోస్టు

.. వివరాలు 4లో




# ఈఏపీసెట్ ఫలితాల్లో రికార్డు

6 రోజుల్లోనే ఈఏపీసెట్ ఫలితాలు

ఇంజనీరింగ్ లో 73.36 శాతం పాస్

అగ్రికల్చర్లో 86.27 శాతం ఉత్తీర్ణత

ఫలితాలు విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కేకే

టాప్-10 ర్యాంకుల్లో ఏపీ విద్యార్థుల సత్తా

మరో వారంలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్

02

రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాల పరీక్ష(టీజ్ ఈఏపీ-2026)ఫలితాలు విడుదల అయ్యాయి. ఆదివారం హైదరాబాద్లోని జేఎన్టీ యూహెచ్లో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డితో కలిసి విడుదల చేశారు. గతేడాది కంటే ఇంజినీరింగ్ లో ఈసారి 0.1 శాతం ఉత్తీర్ణతపెరిగిందని అధికారులు తెలిపారు. వారం రోజుల్లో కౌన్సెలింగ్కి షెడ్యూల్ ప్రకటిస్తామని ఈఏపీసెట్ నిర్వహిస్తున్న జేఎన్టీ యూ అధికారులు వెల్లడించారు.

# అప్పులకు మరోసారి రెడీ

ఆర్బీఐకి ఇండెంట్ పెట్టిన తెలంగాణ సర్కార్

ఈ దఫా రూ. 2వేల కోట్లు.. భారీగా పెరుగుతున్న భారం




**జనతా న్యూస్, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అప్పులకు రెడీ అయింది. ఆర్బీఐ బాండ్ల వేలంలో పాల్గొని రూ.2000కోట్ల అప్పు తీసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇండెంటు పెట్టింది. వచ్చే మంగళవారం ఆర్బీఐ నిర్వహించే ఈ-వేలం ద్వారా ఈ రుణాన్ని సేకరించనుంది. 7.54శాతం వార్షిక వడ్డీ 2028 నాటికి అసలు సొమ్ము చెల్లించేలా రూ.750కోట్లు, 7.70 వార్షిక వడ్డీ, 2087 నాటికి సొమ్ము చెల్లించేలా రూ.500కోట్లు, 7.82 శాతం వార్షిక వార్షిక వడ్డీ, 2047 నాటికి అసలు సొమ్ము చెల్లించేలా రూ.750కోట్ల చొప్పున అప్పుల కోసం ఇండెంట్లు

మిగతా 2 లో

# నేడు కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణస్వీకారం



కేబినెట్ మంత్రులుగా 20 మంది

కాంగ్రెస్కు 11, ఐయూఎంఎల్కు 5

రమేష్ చెన్నితాలకు హోంశాఖ!

వేడుకలో పాల్గొననున్న అగ్రనేతలు

.. వివరాలు 4లో

# ధాన్యం కొనుగోళ్ల పైసలన్నీ కేంద్రానివే

వినియోగించుకోవడంలో విఫలం

రైతులు రోడ్డెక్కడం సిగ్గుచేటు

రుణమాఫీ అమలుకాక డిఫాల్టర్లుగా రైతులు

సర్ ప్రక్రియపై కాంగ్రెస్, భారస రాద్ధాంతం

బండి భగీరథ్ కేసు రాష్ట్ర పరిధిలోదే: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

03



ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం కారణంగా రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టాల్సిన దుస్థితి నెలకొందని కేంద్ర మంత్రి జి.కిషన్రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూపీఏ హయాంలో గిట్టుబాటు ధర రూ.1300 ఉంటే ప్రస్తుతం దాదాపు రూ.2360 వరకు కేంద్ర పెంచినట్టు తెలిపారు.



03

# వైటీపీఎస్‌లో భారీ అగ్నిప్రమాదం

మూడో యూనిట్లో ఆయిల్ లీక్

షార్ట్ సర్క్యూట్‌తో భారీగా వ్యాపించిన మంటలు

ఆదివారం సెలవు కావడంతో తప్పిన ప్రమాదం

# యురేనియం అప్పగిస్తేనే..

యుద్ధం ముగింపు గురించి ఆలోచిస్తాం

మా నుంచి ఎలాంటి పరిహారం ఆశించొద్దు

ఫ్రీజ్ చేసిన ఆస్తుల్లో పావుశాతం కూడా ఇవ్వం

ఇరాన్ ముందు అమెరికా ఐదు షరతులు

అమెరికాను నమ్మలేం.. ఐనా చర్చలకు సిద్ధమే: ఇరాన్. నెతన్యాహుకు ట్రంప్ ఫోన్



04

ఇరాన్తో చర్చలకు యురేనియం బదిలీ, అణు పరిమితులపై ఐదు షరతులను అమెరికా విధిం చింది. ఇరాన్ మీడియా ప్రకారం అమెరికా సమర్పించిన ఐదు ముఖ్య షరతులు ఇలా ఉన్నాయి. ఒకటి యుద్ధ నష్టాలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించవద్దు.




# ఈఏపీసెట్ ఫలితాల్లో రికార్డు

**6 రోజుల్లోనే ఈఏపీసెట్ ఫలితాలు**
**ఇంజనీరింగ్ లో 73.36 శాతం పాస్**
**అగ్రికల్చర్లో 86.27 శాతం ఉత్తీర్ణత**
**ఫలితాలు విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కేకే**
**టాప్-10 ర్యాంకుల్లో ఏపీ విద్యార్థుల సత్తా**
**లి మరో వారంలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఆగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాల పరీక్ష(టీజ్ ఈఏపీ–2026)ఫలితాలు విడుదల అయ్యాయి. ఆదివారం హైదరాబాద్లోని జేఎన్టీ యూహెచ్లో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డితో కలిసి విడుదల చేశారు. గతేడాది కంటే ఇంజినీరింగ్ లో ఈసారి 0.1 శాతం ఉత్తీర్ణతపెరి గిందని అధికారులు తెలిపారు. వారం రోజుల్లో కౌన్సెలింగ్కి షెడ్యూల్ ప్రకటిస్తామని ఈఏపీసెట్ నిర్వహిస్తున్న జేఎన్టీ యూ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ఇంజనీరింగ్, అగ్రి కల్చర్, ఫార్మసి స్ట్రీమ్లలో కలిపి మొత్తం 2,82,195 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఇంజినీరింగ్ విభాగంలో 1,97, 241 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1,44,704 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్లో 84,954 మంది పరీక్ష రాస్తే, 79,294 మంది అర్హత సాధించినట్లు వెల్లడించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు కే. కేశవరావు మాట్లాడుతూ... ఈఏపీసెట్ను విజయవంతంగా నిర్వహించి ఫలితా లను త్వరగా విడుదలకు కృషి చేసిన జేఎన్టీయూ అధికారులని అభినందించా రు. ర్యాంకర్స్కు శుభాకాంక్షలు తెలిపి భవిష్య త్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. అనంతరం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహి ంచిన జేఎన్టీయూహెచ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఈఏపీసెట్ పరీక్ష నిర్వహించిన అనంతరం ఆరు రోజుల్లోనే ఫలితాలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం : చేశారు.

## ఆరు రోజుల్లో ఫలితాలు

ఈఏపీసెట్ పూర్త యిన ఆరు రోజులకే ఫలితా లు వెలువడటం విశేషం. ఇంజినీరిం గ్లోలో టాప్–10 ర్యాంకర్ల వివరాల్ని విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ యోగితా రాణా వివరించారు. ఫలితాల లాగి న్ విండోలో అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి ర్యాంక్ కార్డునుసులభంగా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించా రు. అగ్రికల్చర్, ఫార్మాలో టాపర్స్ గా నిలిచిన వారి వివ రాల్ని సాంకేతిక విద్యా కమిషనర్ దేవసేన వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగంలో 3వ, 4వ ర్యాంకులు, అగ్రికల్చర్, ఫార్మాలో 6,7,9 వ ర్యాంకులు ఏపీ విద్యార్థులు సొంతం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. మరో వారం రోజుల లోపే కౌన్సిలింగ్ షెడ్యూల్. వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపుపై పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, సెట్ కన్వీనర్ విజయ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రష్యాపైకి డ్రోన్ల దండు

**వెయ్యి డ్రోన్లతో ఉక్రెయిన్ భీకర దాడులు**
**ఇళ్లు, మౌలిక సదుపాయాలు ధ్వంసం**
**భారతీయ కార్మికుడు సహా నలుగురు మృతి**
**300 డ్రోన్లతో మాస్కో ప్రతిదాడులు**

**మాస్కో:** రష్యాపై ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిలో ఒక భారతీయ కార్మికుడుతో సహా నలుగురు మరణించగా మరో 12 మంది గాయపడ్డారు. ఈ ఘటన రష్యాలోని మాస్కో ప్రాంతంలో ఆదివారం జరిగింది. అక్కడి భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధృవీకరించింది. ఉక్రెయిన్ ఈ సంవత్సరంలో అతి పెద్ద డ్రోన్ దాడిని చేసింది. దాదాపు వేయికి పైగా డ్రోన్లు రష్యా వైపు పంపించా రు. మాస్కో నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇళ్లు, ఇన్ఫ్రా స్ట్రక్చర్ దెబ్బతిన్నాయి. మాస్కో ప్రాంతంలో ముగ్గురు మరణించగా బెల్గొరోడ్ ప్రాంతంలో ఒకరు చనిపోయారు. మొత్తం పన్నెండు మంది గాయపడ్డారు. భారత రాయబా ర కార్యాలయం అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి, గాయపడిన కార్మికులను ఆసుపత్రిలో కలిసి సహాయం అందించారు. మృతుడి గుర్తింపు ఇంకా వెల్లడి కాలేదు. కంపెనీ నిర్వాహకులు, స్థానిక అధికారులతో కలిసి మృతుడి కుటుంబానికి అన్ని సహాయాలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ దాడులను రష్యా కీవ్ పై ఇటీవలి భారీ దాడికి ప్రతిస్పందన గా అభివర్ణించారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఎక్కువ డ్రోన్లను అడ్డుకున్నట్లు చెప్పింది. మాస్కో మేయర్ సెర్గీ సాజ్యానిన్ 81 డ్రోన్లను కూల్చివేశామని తెలిపారు. డ్రోనే శకలాలు మాస్కో ఆయిల్ రిఫైనరీ సమీపంలో పడ్డాయి కానీరిఫైనరీ సాధారణంగా పని చేస్తోంది. ఈ దాడి తర్వాత మాస్కో విమానాశ్రయాల్లో కొంత సమయం ఆటంకాలు ఏర్పడ్డాయి. రష్యా ఈ దాడులను మాస్ టెర్రర్ అటాక్ అని ఖండించింది. భారతీయుల భద్రత కోసం రాయబార కార్యాలయం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రష్యా ఉక్రెయిన్ పై భారీగా డ్రోన్ దాడి చేసింది. ఈ దాడిలో మొత్తం 300 డ్రోన్లు ఉపయోగించింది. షాహిద్ రకం డ్రోన్లు, జెట్ శక్తి కలిగిన గెర్బెరా ఇటాల్మాస్. పరోడియా రకం మోసపూరిత డ్రోన్లు ఉపయోగించారు. ఉక్రెయిన్లోని 24 స్థలాల్లో దాడులు జరిగాయి. ఉక్రెయిన్ వైమానిక దళం ప్రకారం 269 డ్రోన్లను కూల్చివేయడం లేదా లేదా అడ్డుకోవడం జరిగింది. ఈ దాడి ఉక్రెయిన్పై ఇటీవలి రోజుల్లో జరిగిన అతి పెద్ద దాడుల్లో ఒకటి. రష్యా ఈ వారం మొత్తం వేయికి పైగా డ్రోన్లు, క్షిపణులు ఉపయోగించినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు.

# ప్రచండ భానుడు!

**వచ్చే ఐదు రోజులు భారీ ఉష్ణోగ్రతలు**
**పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ**
**వడదెబ్బతో 10 మంది మృత్యువాత**
**నేటినుంచి తీవ్ర వడగాలులు**
**వాతావరణ శాఖ హెచ్చరిక**



**హైదరాబాద్ :** తెలంగాణలో ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. కాగా రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అధిక ఎండ తీవ్రతతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ ప్రజలను అప్రమత్తం చేసింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో మండుతున్న ఎండలతో వాతావరణం నిప్పుల కొలిమిగా మారింది. ఎండ వేడిమితో ప్రజలు అల్లాడిపోతున్నా రు. ఎండల తీవ్రత క్రమంగా పెరగడంతో వారం రోజులుగా పలు జిల్లాల్లో వడగాలులు అత్యధికంగా నమోదయ్యాయి. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. ప్రచండ భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం బిగ్ అలర్ట్ ఇచ్చింది. వచ్చే ఐదు రోజుల పాటు రాష్ట్రంలో భానుడి భగభగలు ఉండబోతున్నాయని ఎండల తీవ్రతతో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల మంచిర్యాల ఐదుజిల్లాల్లో 45 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఆదివారం మరో 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాల్లో 41 -44 డి గ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. సోమవారం ఏడు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో ఆది లాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, మం చిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా, మేడ్చల్ మల్కాజి గిరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లను నోడల్ ఆఫీసర్లుగా నియ మిస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.దానకిశోర్ ఆదేశాలు జారీచేశారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి వైద్య, రెవె న్యూ, పంచాయతీరాజ్నగరపాలక, మిషన్ భగీరథ, అగ్ని మాపక, కార్మికశాఖల ఆధ్వర్యంలో ఉపశమన చర్యలు చేపట్టా లని ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు జారీచేశారు.

## 10మంది మృత్యువాత...

ఐదు రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో వడగాలు లతో, సంబంధిత రుగ్మతలతో 10 మందికిపైగా మృత్యువాత పడ్డారు. రానున్న 6 రోజులు మరింత అధిక ఉష్ణోగ్రతలు నమో దయ్యేందుకు అవకాశాలున్నాయనే అధికారుల సూచనల నేపథ్యంలో మధ్యాహ్న సమయంలో వీలైనంతవరకు నీడలో ఉండాలని, బయటకు రావొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు వేడిగాలులు (హీట్వేవ్స్) వీచే అవకాశాలున్నాయని తప్పనిసరై బయటకు వెళితే తలకు కర్చీఫ్ ధరించాలని, చలువ కళ్లజోళ్లు పెట్టుకోవా లని, తరచూ నీళ్లు తాగాలని సూచనలు చేశారు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిపాబాద్, జగిత్యాల, మం చిర్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అధికారు లు అంచనా వేస్తున్నారు. రెండు రోజులు వేడిగాలులు (హీట్ వేవ్స్) నమోదైన ప్రాంతాలను 'రెడ్' అలెర్ట్ జోన్లుగా పరిగణిం చాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసు కునేవిధంగా ప్రభుత్వ శాఖలు దృష్టికేంద్రీకరించాల్సి ఉంటు ంది. ప్రధానంగా పాఠశాలల పనివేళలు కుదించాలి. లేదా తర గతులను రద్దు చేయడం ఉత్తమం. విద్యార్థులు సమయానికి నీళ్ల తాగేలా విద్యాలయాల్లో నీటి గంటలు కొట్టాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, చల్లదనం విషయంలో చర్యలు తీసుకునే విధంగా విద్యాశాఖను అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వ హణశాఖ కలెక్టర్లను ఆదేశించింది. దీంతోపాటు పలు చర్యలను సూచించింది. పలుచోట్ల కూలింగ్ స్థలాలను ఏర్పాటు చేయా లి. బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో షెడ్లను నిర్మించాలి. వడగాలుల ముప్పున్న ప్రాంతాలు, అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే చోట్ల చలివేంద్రాలు(మంచినీళ్లు), మజ్జిగ పంపిణీని చేపట్టాలి. వడగాలులకు సంబంధించిన కేసులు హాస్పిటల్లో నమోదైతే ప్రభుత్వానికి వవెంటనే సమాచారం ఇవ్వాలి. బాధితులకు ఐస్ ప్యాక్స్, కూలర్లు, ఏసీలు ఏర్పాటుచేసి ఉపశమనం కల్పించాలి. ఎండవేళ కార్మికులు విశ్రాంతి తీసుకునేలా చర్యలు చేపట్టాలి. భవన నిర్మాణాలు, ఇతర నిర్మాణ ప్రదేశాల్లో చల్లని నీళ్లు, నీడ ప్రాంతాలను ఏర్పాటు చేయాలి.

## ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ...

బంగాళాఖాతంలో నెలకొన్న గాలి విచ్ఛిన్నతితో రాష్ట్రం లో ఇవాళ పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం వడగాలుల ప్రభావంతో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశంతో ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫా బాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా లకు రెడ్ అలర్టు జారీ చేశారు. రాష్ట్రంలో సోమవారం 41 నుంచి 44 మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.

ఈ మేరకు కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైద రాబాద్, మేడ్చల్– మాల్కాజిగిరి, జనగామ, యాదాద్రి భువన గిరి, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ, నాగర్ కర్నూల్, మహ బూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేసింది.

# ఫోరెన్సిక్ ల్యాబ్కి భగీరథ్ ఫోన్

**చాటింగ్ మెసేజ్ లు, కాల్స్ డేటా వెలికితీత**
**వివరాలను సేకరించే పనిలో పోలీసులు**
**సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లపై కేసులు**
**నిందితుల నుంచి నగదు తీసుకొని**
**బాధితులపై అసత్య ప్రచారం**





**హైదరాబాద్ :** పోక్సో కేసులో అరెస్టయి జైలుకెళ్లిన బండి భగీరథ్ వాడుతున్న ఆపిల్ ఐఫోన్ 17 ప్రో మొబైల్ను పేట్ బషీరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఐఫోన్ను సీజ్ చేసి, తదుపరి విచారణ కోసం ఫోరెన్సిక్ ల్యాబు పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మొబైల్ ద్వారా కేసులోక్కి కేసులో కీలక ఆధా రాలు లభిస్తాయని పోలీసులు భావిస్తున్నారు. బాధితురాలైన మైనర్ అమ్మాయితో బండి భగీరథ్ జరిపిన చాటింగ్స్, మెసేజ్లు, వీడియోలు, ఫోటోలతో పాటు సీసీటీవీ ఫుటేజుల్లో ఏమైనా ఉన్నాయా? లేదా వాటిని డిలీట్ చేశారా? అనే కోణంలో ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి పూర్తి స్థాయి నివేదికను తెప్పించుకోనున్నారు. గత ఏడాదిగా ఆ మైనర్ తో భగీరథ్ ఎలా వ్యవహరించేవాడు? ఎలాంటి సందేశాలు పంపించేవాడు? అనే పూర్తి వివరాలను సేకరించే పనిలో పోలీసులు పడ్డారు. అంతేకాదు.. కేవలం ఆమైనర్ అమ్మాయితోనే కాకుండా. ఇంకా ఇంకెంతమంది అమ్మాయిలతో బండి భగీరథ్ కాంటాక్ట్ ఉన్నాడు? వారికి ఎలాంటి సందేశాలు పంపాడు? ఇంకెవరినైనా ఈరకం గా లోబరుచుకున్నాడా? అనే సంచలన డేటాను కూడా పోలీసులు వెలికితీయ బోతున్నారు. ఫోరెన్సిక్ రిపోర్ట్ వస్తే ఈ కేసులో మరిన్ని షాకింగ్ నిజాలు బయటపడే అవకాశం ఉంది.

## అడ్డగోలుగా ప్రచారం చేసిన వారిపై కేసులు

బండి భగీరథ్కు మద్దతు తెలుపుతూ మైనర్ బాధితురాలిపై అడ్డగోలు ప్రచారం చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పోక్సో కేసులో సిట్ దర్యాప్తులో భాగంగా వెలుగులోకి వచ్చిన అన్ని అంశాలపై సీరియస్ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణలో తాజాగా మరో ఊహించని పరిణామం చోటుచేసు కుంది. నిందితుడికి మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన 14 మంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

## నిందితుల నుంచి డబ్బు తీసుకుని యథేచ్ఛగా వీడియోలు..

గతవారం రోజులుగా నిందితుడు బండి భగీరథ్కు మద్దతుగా పలువురు సోషల్ ఇన్ఫ్లూయెన్సర్లు బాధితురాలికి నష్టం కల్గించే ప్రచారం చేశారు. ఆమె మార్ఫింగ్ ఫోటో ఫోటోలను విచ్చలవిడిగా వాడుకున్నారు. తొలుత ఆమెను హనీట్రాప్ కేసు కింద అనై తికప్రచారం చేశారు. బాధితురాలిపేరును కూడా పోక్సోనిబంధనలకు వ్యతిరేకంగా ప్రసారం చేశారు. దీంతో పోక్సో చట్టం కింద తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న నింది తుడు బండి భగీరథ్కు అనుకూలంగా సోషల్ మీడియా వేదికల్లో కొందరు ఇన్ఫ్లు యెన్సర్లు వరుసగా పోస్టులు, వీడియోలు చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. నింది తుడి ఇమేజ్ను క్లీన్ చేయడానికి వీరంతా పెద్ద ఎత్తున డబ్బు తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా కంటెంట్ చేసినట్లు అనుమానిస్తున్నారు. పోక్సో కేసు నిందితులకు అను కూలంగా ప్రచారంచేయడం, బాధితుల వివరాలను పరోక్షంగా ప్రస్తావించడం చట్టరీ త్యానేరం నేరం కావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహా రానికి సంబంధించి హైదరాబాద్ లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో మొత్తం 27 మందిపై ఫిర్యాదు అందింది. నిందితుడి తరపున తప్పుడు ప్రచారం చేస్తూ.. విచారణ ను పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసు లు ప్రాథమిక విచారణ జరిపారు. ప్రాథమిక ఆధారాలు లభించడంతో మొదటి విడతగా మొత్తం 14 మంది ఇన్ఫ్లుయెన్సర్లపై అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశా రు. మిగిలిన వారిపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం18 మే 2026


# ధాన్యం కొనుగోళ్ల పైసలన్నీ కేంద్రానివే

**వినియోగించుకోవడంలో విఫలం**

**రైతులు రోడ్డెక్కడం సిగ్గుచేటు**

**రుణమాఫీ అమలుకాక డిఫాల్టర్లుగా రైతులు**

**సర్ ప్రక్రియపై కాంగ్రెస్, భారస రాద్ధాంతం**

**బండి భగీరథ్ కేసు రాష్ట్ర పరిధిలోదే: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్:** ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం కారణంగా రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టాల్సిన దుస్థితి నెలకొందని కేంద్ర మంత్రి జి.కిషన్రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కోనుగోళ్లు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూపీఏ హయాంలో గిట్టుబాటు ధర రూ.1300 ఉంటే ప్రస్తుతం దాదాపు రూ.2360 వరకు కేంద్ర పెంచినట్లు తెలిపారు. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లను సక్రమంగా నిర్వహించలేకపోతోందన్నారు. బస్తాలు, రవాణా, గోదాముల అద్దె, రుణాల వడ్డీ వంటి అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని చెప్పారు. ఈ సారి కూడా పంట దిగుబడి పెరిగినప్పటికీ ఎందుకు కొనుగోలు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవ డంతో లక్షలాది మంది రైతులు బ్యాంకుల్లో డీఫాల్టర్లుగా మారా రని ఆరోపించారు. రైతు కూలీలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీ లను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కేంద్రంపై నెట్టివేస్తూ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. సన్నవడ్లకు బోనస్ ఇస్తామని ప్రక టించి చివరకు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణలో అధికంగా పండే ధాన్యం, పత్తి పంట లను కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. పత్తికి క్వింటా లుకు రూ.8660 మద్దతు ధర ప్రకటించడంతో రైతులకు లాభం చేకూరుతోందని వివరించారు. రాష్ట్ర మంత్రు లు ఏసీ గదుల్లో ప్రెస్మీట్లు పెట్టడం కాకుండా జిల్లాలకు వెళ్లి రైతుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. యూరి యా బస్తాను రైతులకు రూ.242కే అందిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం బస్తాపై రూ.2500 భారం భరిస్తోందని తెలిపారు. రోహింగ్యాలను వెతికి వెతికి తొలగించాలి... ఓటరు జాబితా ప్రత్యేక పరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అనవసర ఆరోపణలు చేస్తున్నా యని కిషన్ రెడ్డి మండిపడ్డారు. చనిపోయిన వారి, డూప్లికేట్ ఓట్ల తొలగింపు ఎన్నికల సంఘం బాధ్యత అని చెప్పారు. ఒకరికి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉ ఒడకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను మతం పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియ మించి ఎన్నికల సంఘానికి సహకరించాలని పిలుపునిచ్చారు. రోహింగ్యాలు, అక్రమ బంగ్లాదేశీయులపేర్లు ఓటరు జాబితాలో ఉంటే వాటిని తప్పనిసరిగా తొలగించాలని డిమాండ్ చేశారు. పేర నిజమైన ఓటరుకు అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందన్నారు.

### అత్యధిక వ్యాట్ తెలంగాణలోనే..

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలను కూడా కిషన్ రెడ్డి ఖండించారు. అంతర్జాతీయ పరిస్థితులు, ముడి చమురు ధరల ప్రభావంతో పరిస్థితులు మారుతున్నాయని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా ఫ్యూయల్పై వ్యాట్ విధిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని ఆరోపించారు. కేంద్రం గతంలో ఎక్సైజ్ డ్యూటీ తగ్గించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం వ్యాట్ తగ్గించలేదన్నారు. ఎవరు తప్పు చేసినా చట్టం ముందు చర్యలు తీసుకోవాలని బండి భగీరథ్ కేసు, గజ్జల దయానంద్ కేసులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర పోలీసులే దర్యాప్తు చేసి నిజానిజాలు వెలికితీయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలలో కేంద్ర ప్రభుత్వం జోక్యం ఉండదనే విషయం గతంలో అనేక సందర్భాలలో రుజువు అయ్యిందన్నారు.

## చర్లపల్లి - తిరుచానూరు వీక్లీ ఎక్స్ప్రెస్ ప్రారంభం

**జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్రెడ్డి**



**హైదరాబాద్:** హైదరాబాద్ చర్ల పల్లి నుంచి తిరుచానూరు (తిరుపతి) మధ్య కొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలును కేం ద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ నూ తన రైలు సేవలు ఆదివా రం నుంచి ప్రయాణికుల కు అందుబాటులోకి రా 38221 నున్నాయి. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్రెడ్డి మాట్లాడుతూ కొత్తగా అభి వృద్ధి చేసిన చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్ పరిసర ప్రాం తాల ప్రజలకు, తెలంగాణ, రాయలసీమ జిల్లాల భక్తులకు మెరుగైన రైలు కనెక్టివిటీ లభిస్తుందని తెలి పారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు ఈ కొత్త రెగ్యులర్ రైలు సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఈ రైలులో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ క్లాస్లతో కలిపి మొత్తం 20 ఆధునిక కోచ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ రైలు మల్కాజ్గిరి, కాచిగూడ, షాద్నగర్, మహబూబ్నగర్, వనపర్తి రోడ్, గద్వాల, ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు , డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల కడప, రాజంపేట, రేణిగుంట జంక్షన్లలో కూడా స్టాపింగ్స్ కల్పించారు. ట్రైన్ నెం.17059 చర్లపల్లి – తిరుచానూరు ఎక్స్ప్రెస్ ప్రతి ఆదివారం రాత్రి 9:30 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుచానూరు చేరుకోనున్నట్టు తెలిపారు. తిరుగు ప్రయాణంలో ట్రైన్ నెం.17060 తిరుచానూరు – చర్లపల్లి ఎక్స్ప్రెస్ ప్రతి సోమవారం సాయంత్రం 4 గంటలకు తిరుచానూరులో బయలుదేరి మంగళవా రం ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## వైటీపీఎస్లో భారీ అగ్నిప్రమాదం

**మూడో యూనిట్లో ఆయిల్ లీక్**

**షార్ట్ సర్క్యూట్తో భారీగా వ్యాపించిన మంటలు**

**ఆదివారం సెలవు కావడంతో తప్పిన ప్రమాదం**

**భారీగా ఆస్తి నష్టం**



**మిర్యాలగూడ :** యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్లో అగ్నిప్రమాదం కలకలం రేపింది. ప్లాంట్లోని యూనిట్–3 పరిధిలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పంప్ వద్ద ఆయిల్ లీకేజీ కావడం వల్లే మంటలు చెలరేగినట్లు అధికారులు ప్రాథమి కంగా అంచనా వేస్తున్నారు. ప్రమాదంతో ప్లాంట్ ఆవరణ మొత్తం దట్టమైన పొగతో కమ్ముకుంది. అగ్నిప్రమాదంలో కంట్రోల్ కేబుల్స్, వాల్వ్ దెబ్బతిన్నట్లు సమాచారం. అయితే ప్రధాన యంత్రాలకు ముప్పు తప్పినట్లు తెలు స్తోంది. ఘటనపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రా మెగా ధర్మల్ పవర్ ప్లాంట్లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో ఉన్న ఈ ప్లాంట్లో లోని యూనిట్–3 పరిధిలో ఒక్కసారిగా మం టలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే మంటలు వ్యాపిం చడంతో ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజనీర్లు ఒక్కసారిగా భయాందోళనలకు గురై ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీశారు. సమాచారం అందిన వెంటనే స్థానిక రైల్వే, పరిశ్రమల అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలా నికి చేరుకుని మంటలను అదుపు చేసే చర్యలు చేపట్టారు.

### భారీగా దెబ్బతిన్న కంట్రోల్ కేబుల్స్...

ఈ అగ్నిప్రమాదం వల్ల ప్లాంట్కు జరిగిన నష్టంపై ఇంజనీరింగ్ బృందాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఘటన లో ప్లాంట్కు సంబంధించిన కొన్ని కంట్రోల్ కేబుల్స్, వాల్వ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమా చారం. అయితే, పవర్ ప్లాంట్లోని అత్యంత కీలకమైన మెయిన్ మెషినరీ (ప్రధాన యంత్రసామాగ్రి) మరియు టర్బైన్లకు ఎలాంటి న

### పంప్ ఆయిల్ లీకేజీ

ఈ ప్రమాదంపై విద్యుత్ శాఖ అధికారులు ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు. ప్లాంట్లోని ఒక ప్రధాన పంప్ ఆయిల్ లీక్ కావడమే ఈ అగ్నిప్రమాదానికి దారితీసి ఉ ఒడవచ్చని అధికారులు ప్రాథమికంగా నిర్ధా రించారు. లీకైన ఆయిల్ అక్కడే ఉన్న వేడి వాతావరణం లేదా షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలను త్వరగా అంటు కునేలా చేసింది. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో పెద్దగా సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దీంతో అటు అధికారులు, ఇటు కార్మికులు పెద్ద గండం నుంచి బయటపడ్డామని ఊపిరి పీల్చుకున్నారు. ష్టం జరగకపోవడం పెద్ద ఊరటనిచ్చే అంశం. విద్యుత్ ఉత్ప త్తి ప్రారంభానికి ముందే ఇలాంటి సాంకేతిక లోపాలు, ప్ర మాదాలు జరగడంపై ఉన్నతాధికారులు సీరియస్ గా స్పం దించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు పునరా వృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కఠిన తరం చేయాలని ప్లాంట్ మేనేజ్మెంట్ను ఆదేశించారు. వైటీపీఎస్లో నూతనంగా ప్రారంభించబడిన యూని ట్–3లో టర్బన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఆయిల్ లీకై.. షాక్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి నట్లు సమాచారం. అయితే ఆదివారం సెలవు దినంకావడం తో కార్మికులు అధిక మొత్తంలో విధు లకు హాజరుకాకపోవ డంతో పెనుప్రమాదం తప్పినట్లుగా భావిస్తున్నారు. ఈ అగ్గి ప్రమాదంలో కంట్రోల్ కేబుల్స్, వాల్వు దెబ్బతి న్నట్లు సమాచారం. ప్రధాన యంత్రాలకు ముప్పు తప్పిన ప్పటికీ ఆర్థికంగా భారీ నష్టం జరిగినట్లు సమాచారం.

# అప్పులకు మరోసారి రెడీ

మొదటి పేజీ తరువాయి

పెట్టిం ది. మొత్తం 6 రాష్ట్రాలు రూ.20, 100 కోట్ల కోసం ఇండెంట్లు పెట్టాయి.

ఈ ఏడాదిలో... తెలంగాణ ప్రభుత్వం 2026–27 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.82,000 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని ప్రతిపాదించింది. పాత అప్పుల వడ్డీలు, అసలు చెల్లింపులకే సుమారు రూ. 14,329 కోట్లు ఖర్చు చేయనున్నారు. కొత్త రుణాలుగా 2026–27 బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రభుత్వం దాదాపు రూ.60,000కోట్లనుంచి రూ.82,000 కోట్ల వరకు బహిరంగ మార్కెట్ రుణాలు తీసుకోనుంది. తద్వారా ప్ర స్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 5.03 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర మొత్తం అప్పు, 2027 మార్చి నాటికి రూ. 6 లక్షల కోట్లకు పైగా చేరుకునే అవకాశం ఉందని అంచనా.

### అప్పులతో తిప్పలు...

అభివృద్ధి చెందిన రాష్ట్రంగా పేరుగాంచిన తెలంగాణలో, రెండున్నరేండ్ల కాలంలోనే వృద్ధి రేటు భారీగా పడిపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒ కవైపు రెవెన్యూ రాబడులు అంతకంతకూ పడిపోతుండగా.. ఎడాపెడా చేస్తున్న అప్పులు కొత్త తిప్పలు తెస్తున్నట్టు ఆర్థికరంగ నిపుణులు అభిప్రాపడుతున్నారు. గత ఏడాది రూ.54,009.74 కోట్ల అప్పులు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఆ పరి మితిని దాటి ఏకంగా రూ.77,762.35 కోట్ల అప్పులను ప్రభుత్వం చేసినట్టు కాగ్ తా జా గణాంకాల ద్వారా అర్థమవుతున్నది. అంటే అంచనా కంటే 43.98 శాతం అద నంగా అప్పులు చేసింది. ఒకవైపు రెవెన్యూ రాబడులు పడిపోవడం, మరోవైపు అ ప్పులు పెరిగిపోవడాన్ని విశ్లేషిస్తే.. ఆదాయ మార్గాలను పెంచడంలో ప్రభుత్వ విఫల మవుతున్నట్లుగా ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఆర్థిక నిర్వహణలో పాలకులకు పరి పక్వత లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అభిప్రాయపడుతున్నారు. ఇదే ధోర ణి భవిష్యత్తులోనూ కొనసాగితే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తీవ్ర ప్రభావంపడే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయితే ఏటేటా అప్పుల భారం పెరగడంతోపాటు, కొత్త అప్పులు, రీ పేమెంట్లే, వడ్డీలకు భారీగా చెల్లింపులు చేయాల్సి వస్తున్నది. అయితే రీ షెడ్యూల్ చేసిన రుణాలు కొత్తగా వచ్చే ప్రభుత్వంపై పడి ఆర్థిక ఆధోగతికి కారణమయ్యే అవకాశాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బండి సంజయ్ను బర్తరఫ్ చేయాలి

**ప్రధాని తక్షణం స్పందించి నిర్ణయం తీసుకోవాలి**

**బండికి సహకరిస్తూ కేసును తప్పుదారి పట్టిస్తున్న రేవంత్ రెడ్డి**

**బీఆర్ఎస్ పోలింగ్ బూత్ లెవెల్ కమిటీల సమావేశంలో కేటీఆర్**



**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ సుమంత్రివర్గంనుంచి తొలగించి మైనర్ బాలికను లైంగికంగా వేధించిన బండి భగీరథ్ పై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపిం చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు డిమాం డ్ చేశారు. కేంద్ర మంత్రి హోదాలో బండి సంజయ్ కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపిం చారు. ఇప్పటికే తొమ్మిది రోజులు భగీరథ్ను దాచిపెట్టిన బండి సంజయ్ కేసు విచారణను సహకరిస్తారనేది సందేహమని ఆయన చెప్పారు. దేశంలో మొదటి సారి కేంద్ర మంత్రి కొడుకు పై లుకౌట్ నోటీసు ఇచ్చే పరిస్థితి వచ్చిందని ఆయన చెప్పారు. పోక్సో చట్టం పరిధిలో సజావుగా విచారణ జరగాలంటే బండి పదవిలో ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ చేసిన పోరాటాల ఫలితంగానే మైనర్ బాలికకు కొంత న్యాయం జరిగే పరిస్థితి వచ్చిందని చెప్పారు. హస్తినాపురంలో బీఆర్ఎస్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పోలింగ్ బూత్ లేవల్ ఏజెంట్ల సమావేశంలో కేటీఆక్ మాట్లాడుతూ బేటీ బచావో.. బేటీ పఢావో నినాదానికే పరిమితం చేయకుండా నిబద్ధతతో పనిచేయాలని ప్రధాని మోడీని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ మైనర్ బాలిక వేధింపుకేసులో నిందితుడిగా ఉంటే సజావుగా విచారణ ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. లుకౌట్ నోటీసు అందుకున్న నిందితుడు భగీరథ్ను కాపాడేందుకు తండ్రి సంజయ్ ప్రయత్నాలు ప్రారంభించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో కేసును తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయని ఆరోపించారు. బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగడం తెలంగాణకు అవమానకరమని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు. దేశప్రధానికి చిత్త శుద్ధి ఉంటే తక్షణం బండిని మంత్రి పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.


### కేసును నీరుగార్చేందుకు యత్నించిన రేవంత్

మైనర్ బాలికకు అన్యాయం చేసింది కేంద్ర మంత్రి కొడు కైతే, మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని భయభ్రాంతులకు గురిచేసిం ది స్వయంగా కేంద్ర మంత్రి, బండి సంజయ్ అని కేటీఆర్ గుర్తుచేశారు. ఇంత తీవ్రమైన కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅని దుయ్యబట్టారు. హనీ ట్రాప్ కేసు అని ప్రజలను, వ్యవస్థలను తప్పుదారి మళ్లించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేశారని విచారం వ్యక్తంచేశారు. ఈవ్య వహారంలో రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరగని పక్షం లో భవిష్యత్ లో ఏ మైనర్ బాలిక తనకు జరిగిన అన్యాయాన్ని చట్టం ముందుకు తెచ్చే ధైర్యం చేయదని ఆందోళన వ్యక్తం చేశా రు. కేంద్రమంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చినా బాధిత బాలిక తల్లిదండ్రులు అదరలేదు, బెదరలేదని అన్నారు. బండి భగీరథ అనే కామాంధుని చేతిలో విలవిలలాడిన అమ్మా యికి న్యాయం చేయాలని బాలిక తల్లిదండ్రులు చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమని కేటీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనకోసం కేసీఆర్ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించిన గొప్ప నాయ కుడు కేసీఆర్ మరోసారి సీఎం అయితేనే అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల కష్టాలు సమైక్య పాలనను తలపిస్తున్నాయని చెప్పారు. రేవంత్రెడ్డి అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి ప్రశ్నిస్తే కల్లు పీకిగోలీలు ఆడతానని చెబుతుం టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చుట్టూ ప్రజా వ్యతిరేకత అలుముకున్నదని అన్నారు. రేవంత్రెడ్డి దేశంలోనే అసమర్థ ముఖ్యమంత్రి అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కాదు.. విపత్తుల శాఖ

## నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఓఎస్ఎం లోపాలు,

## ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్



**న్యూఢిల్లీ:** నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఫలితాల సమస్య మూడు భాషలపై రాహుల్ గాంధీ విమర్శ లు, పాఠ్యప్రణాళికలో ఆకస్మిక మార్పులతో సహావిద్యా వ్యవ స్థలోని పలు అవకతవకలను ఎత్తి చూపుతూ లోక్ సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యా వ్యవస్థలో పదేపదే ఎదు రవుతున్న వైఫల్యాల కారణంగా విద్యార్థులు అనిశ్చితికి గుర వుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఎక్స్ లో చేసిన పోస్టులో కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిం చారు. మొదట 22 లక్షల మంది విద్యార్థులను ప్రభావితం చేసి న నీట్ పేపర్ లీక్, ఆ తరువాత లోపభూయిష్టమైన ఓఎస్ ఎం(ఆన్ స్క్రీన్ మార్కింగ్) విధానం కారణంగా సీబీఎస్ఈ 12వ తరగతి విద్యార్థులకు ఊహించని విధంగా తక్కువ మార్కులు రావడం, ఇప్పుడు లక్షలాది మంది సీబీఎస్ఈ9వ తరగతి విద్యార్థులను జూలై 1 నుండి అకస్మాత్తుగా ఒక కొత్త భాషనేర్చుకోమని అడిగారు. అందుకు ఉపాధ్యాయులు లేరు, పాఠ్యపుస్తకాలు లేవు. తాత్కాలిక పరిష్కారంగా 6వ తరగతి పుస్తకాలను 14 ఏళ్ల పిల్లలకు అందజేస్తున్నారని అన్నారు. పలు పరీక్షలలో వ్యవస్థాగత వైఫల్యాలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన ను రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యా మంత్రిత్వ శాఖను విపత్తుల శాఖగా అభివర్ణిస్తూ, ప్రభావిత విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. మూడు పరీక్షలు, మూడు వయసుల విభాగాలు. ఒకే మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒక్కసారి కూడా విఫలం కాలేదు. ఆయన దేశంలోని ప్రతి వయసు విభాగానికి చెందిన విద్యార్థులను ఒకేసారి విఫలం చేశారు. ప్రతి ప్రకటన పిల్లలను మరింత అనిశ్చితిలోకి నెడుతోంది. ఏ వైఫల్యానికి శిక్షపడటం లేదు. విద్యామంత్రిత్వ శాఖ ఒక విపత్తుల శాఖగా మారింది. ప్రధానమంత్రి మోడీ జీ- మీరు, మీ మంత్రి కలిసి భవిష్యత్తును నాశనం చేసిన లక్షలాది మం ది పిల్లలకు కనీసం క్షమాపణ అయినా చెప్పగలరా? అని ప్రశ్నించారు.

# చార్‌ధామ్‌లో పెరుగుతున్న మృతులు

## 28 రోజుల్లో 53 మంది మృతి.. అత్యధికంగా కేదార్నాథ్ 28 మంది మృతి

## 15.63 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య

## గుండెపోటు, ఆల్టిట్యూడ్ సిక్నెస్, హైపర్ టెన్షన్తోనే అధిక మరణాలు

**డెహ్రాడూన్:** ఒకవైపు చార్ధామ్కు వచ్చే యాత్రికులు పెరుగుతుండగా, మరోవైపు సంభవిస్తున్న మరణాల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. ఏప్రిల్ 19 నుండి నాలుగు పుణ్యక్షేత్రా లను సందర్శిస్తున్న యాత్రికుల సంఖ్య 15.63 లక్షలకు చేరు కోగా, మరణాల సంక్య కూడా ఆందోళనకరంగా పెరిగింది. ఉత్తరాఖండ్ రాష్ట్ర అత్యవసర కార్యాచరణ కేంద్రం (ఎస్ఈ ఓసీ) ప్రకారం ఆదివారం నాటికి 53 మరణాలు నమోదయ్యా యి. వీటిలో ఒక్క కేదార్నాథ్లోనే 28 మరణాలు సంభవిం చాయి. బద్రీనాథ్ 10 మరణాలు, యమునోత్రి 8, గంగోత్రి లలో 7 మరణాలు సంభవించాయి. ఈ మరణాలు ప్రమాదాల కారణంగా కాకుండా గుండెపోటు, ఆల్టిట్యూడ్ సిలెనెస్ (ఎత్తు) యిన ప్రదేశాల అనారోగ్యం), అధిక రక్తపోటు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగా సంభవించాయని ఆరోగ్య అధికారులు తెలిపారు. 2024 యాత్రలో 246 మంది యాత్రి కులు మరణించగా, 2025 సీజన్లో ఈ సంఖ్య 83గా నమోద యింది. ఎత్తయిన ప్రదేశాలు, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, శ్రమతో కూడిన ఎత్తులకు ఎక్కడం వంటి లక్షణాలతో కూడిన ఈ భూభాగం ముఖ్యంగా వృద్ధ యాత్రికులకు, అనారోగ్య సమస్యలు ఉన్న వారికి ప్రాణసంకటంగా మారింది, దీనిపై అప్రమత్తంగా ఉండాలని ఉత్తరాఖండ్ ఆరోగ్య మంత్రి సుబోధ్ ఉనియాల్ అన్నారు. యాత్రను పూర్తి చేయాలనే తొం దరలో యాత్రికులు తమ శరీరం ఇచ్చే ముందస్తు హెచ్చరి కలను విస్మరిస్తున్నారని అన్నారు. ఈ ప్రమాదాలను తగ్గించ డానికి ప్రభుత్వం వైద్య మౌలిక సదుపాయాలను పెంచింది. యాత్ర మార్గంలో 47 ఆస్పత్రులను ఏర్పాటు చేశారు. వివిధ రవాణా కేంద్రాల వద్ద 400 మంది వైద్యులతో పాటు, 2820 మంది ఆరోగ్య సిబ్బందిని నియమించారు. బద్రీనాథ్, కేదార్ నాగ్లలో అదనపు ఆస్పత్రులను ఏర్పాటు చేయనున్నట్లు ఉనియాల్ తెలిపారు.

# యురేనియం అప్పగిస్తేనే..

## యుద్ధం ముగింపు గురించి ఆలోచిస్తాం

## మా నుంచి ఎలాంటి పరిహారం ఆశించొద్దు

## ఫ్రీజ్ చేసిన ఆస్తుల్లో పావుశాతం కూడా ఇవ్వం

## ఇరాన్ ముందు అమెరికా ఐదు షరతులు

## అమెరికాను నమ్మలేం.. ఐనా చర్చలకు సిద్ధమే: ఇరాన్

## నెతన్యాహుకు ట్రంప్ ఫోన్



వాషింగ్టన్/టెహ్రాన్: ఇరాన్తో చర్చలకు యురేనియం బదిలీ, అణు పరిమితులపై ఐదు షరతులను అమెరికా విధిం చింది. ఇరాన్ మీడియా ప్రకారం అమెరికా సమర్పించిన ఐదు ముఖ్య షరతులు ఇలా ఉన్నాయి. ఒకటి యుద్ధ నష్టాలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించవద్దు. రెండు ఇరాన్ వద్ద ఉన్న నాలుగు వందల కిలోల ఉన్నత స్థాయి సమృద్ధి చేసిన యురేనియంను అమెరికాకు బదిలీ చేయాలి. మూడు ఇధాన్ అణు సౌకర్యాల్లో ఒక్కటి మాత్రమే కొనసాగాలి. నాలుగు ఇరాన్ స్తంభించిన ఆస్తుల్లో 25 శాతం కూడా విడుదల చేసేది లేదు. ఐదు షరతులకు అంగీకరించిన తర్వాత మాత్రమే యుద్ధం ముగింపు అమలు చేయాలి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మాట్లాడుతూ అమెరికా పై నమ్మకం లేదు కానీ చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అంతకుముందు ఇరాన్ తన వైపు నుంచి కూడా ఐదు విశ్వసనీ యమైన, నిర్మాణాత్మకమైన షరతులు సమర్పించింది. ఒకటి అన్ని రంగాల్లో యుద్ధం ముగించాలి ముఖ్యంగా లెబనాన్. రెండు ఇరాన్పై ఆంక్షలు ఎత్తివేయాలి. మూడుస్తంభిం చిన నిధులు విడుదల చేయాలి. నాలుగు యుద్ధ నష్టాలకు పరిహారం చెల్లించాలి. ఐదు హోర్ముజ్ జలసంధిపై ఇరాన్సార్వ భౌమ హక్కులను గుర్తించాలి. ఇరు వర్గాల ఈ షరతుల మధ్య తేడాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఫిబ్రవరి 28 నుంచి మొదలైన సంఘర్షణ తర్వాత ఏప్రిల్లో లో సూచనాత్మక ప్రశాంతత ఏర్పడింది.

# స్వీడన్‌లో మోడీ

## స్వయంగా స్వాగతం పలికిన ప్రధాని క్రిస్టర్సన్

## మోడీ విమానానికి ఎస్కార్టుగా గ్రిపెన్ యుద్ధ విమానాలు భారత్-స్వీడన్ మైత్రి బలోపేతం

## సోషల్ మీడియాలో ప్రధాని మోడీ పోస్టు



**గోథెన్ బర్గ్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల స్వీడన్ పర్యటనలో భాగంగా గోథెన్బర్గ్కు ఆదివారం చేరుకున్నారు. స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్ మోడీని విమానాశ్ర యంలో హృదయపూర్వకంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రధాని భారతదేశం-స్వీడన్ మైత్రిని మరింత బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నామని తెలిపారు. తన సామాజిక మాధ్యమాల్లో రాస్తూ గోథెన్బర్గ్లో దిగానని చెప్పారు. స్వీడన్ ప్రధాన మంత్రి క్రిస్టర్సన్తో కలిసి వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ రంగాల్లో భారతదేశం స్వీడస్ మైత్రిని ముందు కు తీసుకెళ్లడానికి సమావేశం అవుతానని అన్నారు. ఈ సందర్భం లో ఇరు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలపరచడానికి ఎదురుచూస్తున్నామని స్పష్టం చేశారు. భారతదేశం, స్వీడన్ మధ్యద్వైపాక్షిక సంబంధాలు, ప్రజాస్వామ్య విలువలు, స్థిరత్వం, సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ, ఆవిష్కరణపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఈ పర్యటన భారతదేశం, స్వీడన్ మధ్య సంబంధాల ను మరింత గాఢం చేస్తుందని మోడీ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో రక్షణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, స్టార్టప్లు, సరఫరా గొలుసులు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని లక్ష్యం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విమానం స్వీడన్ గగనతలంలోకి ప్రవేశించగానే స్వీడన్ గ్రిపెన్ యుద్ధ విమానాలు గౌరవప్రదంగా ఎస్కార్ట్ చేశాయి. గ్రిపెన్ యుద్ధ విమానాలు అధునాతన సాంకేతికతతో తయారైనవి. ఇవి స్వీడన్ వైమానిక దళం ముఖ్య ఆయుధాలు.

### మోడీ నెదర్లాండ్స్ పర్యటనలో 17 ఒప్పందాలు

ప్రధానమంత్రి మోడీ, నెదర్లాండ్స్ ప్రధాన మంత్రి రాబ్ జెట్టెన్ మధ్య జరిగిన సమావేశాల్లో ఇరు దేశాల మధ్య 2026 నుంచి 2030 వరకు వ్యూహాత్మక భాగస్వామ్య రోడ్ మ్యాప్ను ఆమోదించారు. ఈ పర్యటనలో పదిహేడు ముఖ్యమైన ఒప్పందా పై సంతకాలు జరిగాయి. వాటిలో చోళ రాగి ఫలకాల అప్పగింత, వలసలపై అవగాహన



ఒప్పందం, ధోలేరాలో సెమీకండక్టర్ ఫ్యాబ్ కు మద్దతుగా టాటా ఎలక్ట్రానిక్స్ ఏఎస్ఎంఎల్ మధ్య ఒప్పందం, కీలక ఖనిజాలపై సహకారం, కల్పసర్ ప్రాజెక్టుపై సాంకేతిక సహకా రం, గ్రీన్ హైడ్రోజన్ సహకార ప్రణాళిక, పునరుత్పాదక ఇంధనం పై సంయుక్త కార్యవర్గం,ఆరోగ్యం, సుంకాలు, ఉన్నత విద్య, నలంద విశ్వవిద్యాలయం, లైడెన్ విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందాలు ఉన్నాయి.

### ప్రధానికి స్వీడన్ ప్రతిష్టాత్మక పురస్కారం

స్టాక్ హోమ్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వీడన్ ప్రతి ష్టాత్మక పురస్కారం రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్ను అం దుకున్నారు. స్కాండి నేవియన్ దేశమైన స్వీ డన్ ఒక ప్రభుత్వ అధి నేతకు ఇచ్చే అత్యుత్త మైన అవార్డు ఇది. ఈ అవార్డును మోడీ స్వీడన్ పర్యటన సందర్భంగా ఆదివారం నాడు అందుకున్నారు. ప్రధాని మోడీకి ఇది 31వ అంతర్జాతీయ పురస్కారం. రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్ పురస్కా రాన్ని 1748లో వ్యవస్థాపించారు. స్వీడన్ కోసం లేదా స్వీడన్ ప్రజల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ప్రభుత్వ కార్యకలాపాలలో చేసిన వ్యక్తిగత కృషిని, అలాగే ప్రభు త్వ పనులు, విధులను విజయవంతంగా నిర్వర్తించినందుకు గుర్తింపుగా దీనిని ఇస్తారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం మోడీ అదివారం స్వీడన్కు చేరుకున్నారు. స్టాక్హోమ్లోని గోథెన్బర్గ్ విమానాశ్రయంలో ఆయనకు స్వీడన్ ప్రధాని ఉల్ఫ క్రిస్టర్సన్ స్వాగతం పలికారు.

# చౌకబారు వ్యక్తిని కాను

## స్టాలిన్ తో స్నేహం రాజకీయాలకు అతీతం

## ఎమ్మెల్యేగా ఆయన ఓటమి బాధ కలిగించింది

## విజయ్ అసాధారణ విజయం సాధించారు

## ఫోన్ లో ముందుగా అభినందించింది నేనే

## నాకెలాంటి అసూయ లేదు; రజనీకాంత్

## మా మధ్య ఉన్నది పోటీ మాత్రమే: కమల్ హాసన్



**చెన్నయ్:** ఇటీవల తన చర్యల పట్ల ఊహాగానాలు ఊపందుకోవడంతో తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ఆదివార మిక్కడ తన పోయేస్ గార్డెన్ నివాసంలో మీడియాతో మాట్లాడుతూ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అవ్వ డంపై తన అభిప్రాయం, స్టాలిన్ తో జరిగిన సమావేశం, రాజకీయ ఊహాగానాలు వంటి అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఎంజీఆర్, ఎన్టీఆర్ కంటే విజయ్ గొప్పనేను ఈ ప్రెస్ మీట్ ఎందుకు పెట్టానంటే ఎన్నికల సమయంలో నా గురించి చాలా విమర్శలు వస్తున్నాయి. నేను స్పందించక పోతే అవి నిజమని అందరూ నమ్మేస్తారు. విజయ్ ముఖ్యమంత్రి అయిన విషయం విని నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. నేను రాజకీయాల్లో లేను. చాలా కాలం నుంచి రాజకీయాల నుంచి దూరంగా ఉన్నాను. విజయ్కు నాకు 28 సంవత్సరాల వయసు తేడా ఉంది. ఆయన బీజేపీ, డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి ప్రధాన పార్టీలకు వ్యతిరేకంగా నిలబడి సొంతంగా గుర్తింపు సాధించారు. ఆయన విజ యం విప్లవాత్మకమైనది. ఎంజీఆర్, ఎన్టీఆర్ సాధించిన దానికంటే పెద్దది. విజయ్ ద్రావిడ పార్టీల ఆధిపత్యానికి ముగింపు పలికారు అని తెలిపారు. విజయ్ను చూసి నేను ఎందుకు అసూయపడతాను? కమల్ ముఖ్యమంత్రి అయితే అసూయపడేవాడిని కావచ్చు. నేను రాజకీయాల్లో లేనందున ఎవరి గురించి అసూయపడే ప్రశ్నే లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే విజయ్కు అభినందనలు తెలిపాను.

### స్టాలిన్తో 40 ఏళ్ల స్నేహం

ఎన్నికల ఫలితాల తర్వాత స్టాలిన్ను కలిసాను. అది పూర్తిగా స్నేహపూర్వక సమావేశం. రాజకీయాలతో సంబం ధం లేదు. స్టాలిన్తో నాకు 35 నుంచి 40 సంవత్సరా లస్నేహం ఉంది. ఆయన తన నియోజకవర్గంలో ఓడిపోయినం దుకు బాధపడ్డాను. స్నేహితుడిగా వెళ్లి కలిశాను. ఇది ఎలాంటి రాజకీయ సంకేతం కాదు. డీఎంకే, ఏఐఏడీఎంకేల మధ్య కూటమి ఏర్పాటు చేయడానికి నేను మధ్యవర్తిగా పని చేశానని వచ్చిన ఊహాగానాలు నన్ను బాధపెట్టాయి. నేను అలాంటి రాజకీయాలు చేసే వ్యక్తిని కాదుఅని చెప్పారు. కమల్హాసన్ సీఎం అయితే అసూయ పడే వాడ్ని అంటూ తమిళ సూపర్స్ ర్ రజనీకాంత్ చేసిన వ్యాఖ్యపై సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) అధినేత స్పందించారు. ఆదివారం తమిళనాడు, మదురైలో ఒక సినిమా కార్యక్రమానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మేమిద్దరం ఎప్పుడూ ఒకరినొకరు చూసి అసూయపడలేదు. మేము పోటీ పడతాం కానీ అసూయ ఎప్పుడూ లేదు.

### తమిళనాడులో మేము ఉత్తమ క్రీడాకారులం.

సినిమా రంగంలో ఉన్నాం కానీ క్రికెట్ ఆడినా అదే విధంగా ఉండేవాళ్లం అని చెప్పారు.

# నేడు కేరళం సీఎంగా సతీశన్ ప్రమాణస్వీకారం

## కేబినెట్ మంత్రులుగా 20 మంది

## కాంగ్రెస్కు 11, ఐయూఎంఎల్కు 5

## రమేష్ చెన్నితాలకు హోంశాఖ!

## వేడుకలో పాల్గొననున్న అగ్రనేతలు



**తిరువనంతపురం:** కేరళ ముఖ్య మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీడీ సతీశన్ సోమ వారం ఉదయం 10 గంట లకు తిరువనంతపు రం సెంట్ర ల్ స్టేడియంలో ప్రమాణం స్వీకా రం చేయనున్నారు. ఆయనతో పాటు 20 మంది మంత్రులు క డా ప్రమాణం చేయనున్నారు. వీరి పేర్లను ఆదివారం సాయంత్రం వీడీసతీశన్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకరు లోక్భవన్లో సమర్పించారు. భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం కోసం అసెంబ్లీలో 63 స్థానాలను గెలుచుకున్నప్ప టికీ తమ పార్టీ 11 మంత్రి పదవులను మాత్రమే తీసుకుందని ఆయన తెలిపారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ కు ఐదు మంత్రి పదవులు ఇవ్వగా, కేరళ కాంగ్రెస్ పార్టీకి చీఫ్ విప్ పదవి దక్కనుంది. కాంగ్రెస్ తరఫున సీనియర్ నాయకులు రమేష్ చెన్నితల, కే. మురళీధరన్, సన్నీ జోసెఫ్ కు కేబినెట్ జాబితాలో చోటు దక్కింది. అయితే రమేష్ చెన్నితలకు కీలకమైన హోం శాఖ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీనియర్ శాసనసభ్యుడు తిరువంచూర్ రాధాకృష్ణను అసెంబ్లీ స్పీకర్గా నియమించాలని కూడా యూడీఎఫ్ నిర్ణయించింది. షానిమోల్ ఉస్మాన్ ఉపసభాప తిగా వ్యవహరిస్తారు. ప్రకటించిన ఇతర మంత్రుల జాబితాలో పీకే కున్హాలి కుట్టి, మాన్స్ జోసెఫ్, షిబు బేఈ జాన్, అనూప్ జాకబ్, సీపీ జాన్, ఏపీ అనిల్ కుమార్, ఎన్. షంసుద్దీన్, పీసీ విష్ణునాథ్, రోజీ ఎం. జాన్, బిందు కృష్ణ, ఎం. లీజు, కేఎంషాజీ, పీకేబషీర్, వీఐ అబ్దుల్ గఫూర్, టీ సిద్దిక్, కేఏ తులసి, ఓజే జనీష్ ఉన్నారు. కొత్త ప్రభుత్వంలో మంత్రి బాధ్యతలు స్వీకరించడా నికి ఐదుగురు నాయకులను ఎంపిక చేసినట్లు ముస్లిం లీగ్ అధినేత పనక్కాడ్ సాదిక్ అలీ షిహాబ్ తంగల్ తెలిపారు. మంత్రివర్గంపై శుక్ర వారం ప్రారంభమైన చర్చలు ఆదివారం సాయంత్రానికి కొలిక్కి వచ్చాయి. సోమవారం జరిగే సతీశన్ ప్రమాణ స్వీకారానికి రాహుల్ గాంధీ. ప్రియాంకా గాంధీ వాద్రా, మల్లికార్జున్ ఖర్గే సహాపార్టీకి చెందిన అగ్రనాయకులు హాజరవుతారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. తెలంగాణ - ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు కూడా ఈ కార్యక్రమానికి ఎ ే జ ం వ ు తా ం ని భావిస్తున్నారు. తమిళనాడుముఖ్యమంత్రి విజయ్ హాజరవు. తారా లేదా అనే అంశంపై కూడా రాజకీయ వర్గాలదృష్టికేంద్రీ కృతమై ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రికి ఇప్పటికే ఆహ్వా నం పంపామని, ఆయన హాజరుకు సంబంధించిన నిర్ధారణ త్వరలోనే వెలువడుతుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

# ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లోకి దూసుకెళ్లిన ఆర్‌సీబీ

**పంజాబ్ కింగ్స్‌పై 23 పరుగుల తేడాతో గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

**ఈ విజయంతో ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్‌కు చేరిన తొలి జట్టుగా ఆర్‌సీబీ ఘనత**

**అర్ధ సెంచరీలతో రాణించిన వెంకటేశ్ అయ్యర్, విరాట్ కోహ్లీ**

**పంజాబ్ తరఫున శశాంక్ సింగ్ మెరుపు హాఫ్ సెంచరీ చేసినా ఫలితం శూన్యం**

**బెంగళూరు విజయంలో కీలకపాత్ర పోషించిన రసిఖ్ సలామ్ దార్**





ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తూ ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. ఆదివారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆర్‌సీబీ 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో, ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ బెర్తును ఖాయం చేసుకున్న తొలి జట్టుగా ఆర్‌సీబీ నిలిచింది. తొలుత బ్యాటింగ్‌లో వెంకటేశ్ అయ్యర్, విరాట్ కోహ్లీ అర్ధ సెంచరీలతో చెలరేగగా, అనంతరం బౌలర్లు రాణించడంతో బెంగళూరు ఖాతాలో మరో గెలుపు చేరింది. శశాంక్ సింగ్ వీరోచిత పోరాటం చేసినా పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. 223 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భువనేశ్వర్ కుమార్ ధాటికి ప్రియాన్ష్ ఆర్య (0), ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (2) పెవిలియన్ చేరారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (1) కూడా విఫలమవడంతో పంజాబ్ 19 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో కూపర్ కనోలీ (37), సూర్యాంశ్ షెడ్గే (35), మార్కస్ స్టొయినిస్ (37) ఫర్వాలేదనిపించారు. అయితే, అసలు సంచలనం శశాంక్ సింగ్ రూపంలో వచ్చింది. కేవలం 27 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 56 పరుగులు చేసిన శశాంక్, ఒకానొక దశలో పంజాబ్‌కు విజయంపై ఆశలు రేపాడు. కానీ, కీలక సమయంలో రసిఖ్ సలామ్ దార్ అతన్ని ఔట్ చేయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. చివరికి పంజాబ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 199 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఆర్‌సీబీ బౌలర్లలో రసిఖ్ సలామ్ దార్ 3 వికెట్లతో చెలరేగగా, భువనేశ్వర్ కుమార్ రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు, టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ఆర్‌సీబీ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలోనే జాకబ్ బెథెల్ (11) వికెట్ కోల్పోయినా, కెప్టెన్ విరాట్ కోహ్లీ (37 బంతుల్లో 58; 4 ఫోర్లు, 3 సిక్సులు), దేవదత్ పడిక్కల్ (25 బంతుల్లో 45; 4 ఫోర్లు, 3 సిక్సులు) అద్భుతమైన భాగస్వామ్యంతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. వెంకటేశ్ అయ్యర్ అసలు సిసలు విధ్వంసం సృష్టించాడు. కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 73 పరుగులు చేశాడు. చివర్లో టిమ్ డేవిడ్ (12 బంతుల్లో 28) కూడా మెరుపులు మెరిపించడంతో ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగుల భారీ స్కోరు సాధించింది.

## ఐపీఎల్‌లో మహమ్మద్ సిరాజ్ అరుదైన ఘనత



గుజరాత్ టైటాన్స్ స్టార్ పేసర్, హైదరాబాదీ ఆటగాడు మహమ్మద్ సిరాజ్ తన కెరీర్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. శనివారం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో టీ20 ఫార్మాట్‌లో 200 వికెట్లను పూర్తి చేసుకున్నాడు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ ఘనత సాధించాడు. కేకేఆర్ ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో కెప్టెన్ అజింక్యా రహానెను ఔట్ చేయడం ద్వారా సిరాజ్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. సిరాజ్ విసిరిన అద్భుతమైన ఇన్‌స్వింగర్‌కు రహానె (14) డిఫెన్స్ ఛేదించుకుని బంతి వికెట్లను గిరాటేసింది. ఈ వికెట్‌తో టీ20ల్లో 200 వికెట్లు పడగొట్టిన 21వ భారత బౌలర్‌గా సిరాజ్ నిలిచాడు. తన 174వ టీ20 మ్యాచ్‌లో ఈ మైలురాయిని చేరుకున్న సిరాజ్ ఐపీఎల్‌లో ఇప్పటివరకు 121 మ్యాచ్‌లలో 123 వికెట్లు పడగొట్టాడు. అయితే, సిరాజ్ వ్యక్తిగత రికార్డు సాధించిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బౌలర్లు మాత్రం పూర్తిగా తేలిపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 247 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ ఫిన్ అలెన్ (93) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. కేవలం 35 బంతుల్లో 4 ఫోర్లు, 10 సిక్సర్లతో గుజరాత్ బౌలింగ్‌ను తుత్తునియలు చేశాడు. అతడికి అండగా అంగ్‌క్రిష్ రఘువంశీ (82 నాటౌట్), కామెరాన్ గ్రీన్ (52 నాటౌట్) మెరుపు అర్ధశతకాలతో రాణించారు. గుజరాత్ ఫీల్డర్లు రెండుసార్లు క్యాచ్‌లు వదిలిపెట్టడంతో అలెన్ మరింత రెచ్చిపోయాడు. రహానె ఔటయ్యాక, అలెన్-రఘువంశీ రెండో వికెట్‌కు 95 పరుగులు జోడించగా, ఆ తర్వాత రఘువంశీ-గ్రీన్ అజేయంగా మూడో వికెట్‌కు 108 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి కేకేఆర్‌కు భారీ స్కోరును అందించారు.

## రేసులోనే ఢిల్లీ.. రాజస్తాన్‌పై ఉత్కంఠ విజయం

**రాణించిన స్టార్క్, రాహుల్, పోరెల్**



న్యూఢిల్లీ: ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే ఖచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొట్టింది. మిచెల్ స్టార్క్ (4/40) అద్భుత బౌలింగ్‌కు తోడు కేఎల్ రాహుల్ (42 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 56), అభిషేక్ పోరెల్ (31 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 51) సత్తా చాటడంతో సొంతగడ్డపై ఆదివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై విజయం సాధించింది. రాజస్థాన్ ఇచ్చిన 194 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

ఓపెనర్లు రాహుల్, పోరెల్ తొలి వికెట్‌కు 61 బంతుల్లోనే 105 పరుగులు జోడించి బలమైన పునాది వేశారు. కానీ, సాహిల్ పరాఖ్ (9), ట్రిస్టన్ స్టబ్స్ (4), డేవిడ్ మిల్లర్ (9)ను వెంటవెంటనే ఔట్ చేసిన రాయల్స్ బౌలర్లు ఉత్కంఠ రేపినా.. చివర్లో కెప్టెన్ అక్షర్ పటేల్ (18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 34 నాటౌట్), ఇంపాక్ట్ ప్లేయర్ అశుతోష్ శర్మ (5 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 18 నాటౌట్) జట్టును గెలిపించారు. తొలుత రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 193 పరుగులు చేసింది. జైస్వాల్ (12) నిరాశ పరిచినా.. ధ్రువ్ జురెల్ (40 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 53), కెప్టెన్ రియాన్ పరాగ్ (26 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్లతో 51), వైభవ్ సూర్యవంశీ (21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 46) భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. దాంతో రాయల్స్ ఓ దశలో 14 ఓవర్లకు 160/2తో నిలిచి 230పైచిలుకు స్కోరు చేసేలా కనిపించింది. కానీ, 15వ ఓవర్లో పరాగ్‌తో పాటు డొనోవన్ ఫెరీరా (0), రవి సింగ్ (4)ను ఔట్ చేసిన స్టార్క్ రాజస్థాన్ నడ్డి విరిచాడు. శుభమ్ దూబే (5)ను మాధవ్ తివారీ పెవిలియన్ చేర్చడంతో తీవ్ర ఒత్తిడిలో పడింది. దసున్ షనక (10) నిరాశపరిచాడు. మొత్తంగా 33 పరుగుల వ్యవధిలోనే 6 వికెట్లు కోల్పోయి లయ తప్పింది. స్టార్క్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

43 ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ కొట్టిన సిక్సర్లు. ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా అభిషేక్ శర్మ (2025లో42 ) రికార్డు బ్రేక్ చేశాడు.

సంక్షిప్త స్కోర్లు : రాజస్థాన్: 20 ఓవర్లలో 193/8 (జురెల్ 53, పరాగ్ 51, స్టార్క్ 4/40);

ఢిల్లీ : 19.2 ఓవర్లలో 197/5 (రాహుల్ 56, పోరెల్ 51, ఆర్చర్ 2/35)

## ధోనీ వచ్చేస్తున్నాడు.. సన్‌రైజర్స్ మ్యాచ్‌తో ఎంట్రీ?

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న క్షణం రానే వస్తోందా? గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ ఎట్టకేలకు తన పునరాగమనానికి సిద్ధమవుతున్నాడా?.. ఈ ప్రశ్నలకు అవుననే సంకేతాలు ఇచ్చాడు టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్. సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న అత్యంత కీలకమైన మ్యాచ్‌లో ధోనీ బరిలోకి దిగే అవకాశాలున్నాయని అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. ఈ సీజన్ ప్రారంభానికి ముందు ప్రీ-సీజన్ ట్రైనింగ్‌లో పిక్క గాయంతో బాధపడిన 44 ఏళ్ల ధోనీ ఇప్పటివరకు జరిగిన 12 మ్యాచ్‌లకు పూర్తిగా దూరమయ్యాడు. ఇటీవలే లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ధోనీ వస్తాడని భావించినా, చివరి నిమిషంలో ఆయన చెన్నైలోనే ఉండిపోయాడు. ఆ మ్యాచ్‌లో చెన్నై 7 వికెట్ల తేడాతో ఓటమి పాలవడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే, తాజాగా తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. ధోనీ పునరాగమనంపై ఆశలు రేకెత్తించాడు. "ఇప్పటికీ నాణ్యమైన పేస్ హిట్టర్ గురించి మాట్లాడితే అది ధోనీనే.



సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌లో అతడు ఆడేందుకు మంచి అవకాశం ఉందని నాకనిపిస్తోంది. ఏం జరుగుతుందో చూద్దాం" అని అశ్విన్ పేర్కొన్నాడు. గడిచిన రెండు, మూడు మ్యాచ్‌ల నుంచే ధోనీ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడని తాను విన్నట్లు కూడా ఆయన తెలిపాడు. ధోనీ గైర్హాజరీలో జట్టు మేనేజ్‌మెంట్‌పై వస్తున్న విమర్శలను అశ్విన్ తోసిపుచ్చాడు. "గాయాల విషయంలో కెప్టెన్ లేదా కోచ్‌ను నిందించలేం. ఇది పూర్తిగా ఫిజియోథెరపీ, స్పోర్ట్స్ సైన్స్‌కు సంబంధించిన విషయం" అని ఆయన వివరిం చారు. ధోనీ లేని లోటు చెన్నై బ్యాటింగ్‌లో స్పష్టంగా కనిపి స్తోంది. అతడి స్థానంలో వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్ వ్యవహరిస్తున్నప్పటికీ, డెత్ ఓవర్లలో ఫినిషర్‌గా ధోనీ అను భవం జట్టుకు ఎంతో అవసరం. లక్నోతో ఓటమితో చెన్నై జట్టు పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 12 పాయింట్లు, ం0.027 నెట్ రన్ రేట్‌తో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో గెలవడం చెన్నైకి తప్పనిసరి. ఈ నేపథ్యంలో, చెపాక్ మైదానంలో జరిగే ఈ మ్యాచ్‌లో 'తలా' ధోనీ అడుగుపెడతాడో లేదో అని అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# తమిళ దర్శకుడు వేధించాడు..

## నాపై కేసు పెట్టారు: లావణ్య త్రిపాఠి సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ నటి, కొణిదెల వారి కోడలు లావణ్య త్రిపాఠి తన కెరీర్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత 'సతీ లీలావతి' చిత్రంతో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు సంచలన విషయాలు వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో తాను కూడా వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె తెలిపారు. కెరీర్ ఆరంభంలో ఓ తమిళ దర్శకుడు తనతో అసభ్యంగా ప్రవర్తించాడనీ దాంతో ఆ సినిమానే వదులుకున్నానని, దీనిపై చిత్రబృందం తన మీద కేసు పెట్టిందన్నారు. అంతటితో ఆగకుండా మీడియాలోనూ తప్పుడు కథనాలు రాయించారని, ఆ ఘటనతో మానసికంగా తాను కుంగిపోయానని తెలిపింది. అలాగే, బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'గీత గోవిందం' చిత్రంలో హీరోయిన్‌గా తొలి అవకాశం తనకే వచ్చిందని, అయితే ఆ సమయంలో వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ ఆఫర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని లావణ్య వెల్లడించారు. ఇక వరుణ్ తేజ్‌తో తన ప్రేమ, వైవాహిక జీవితం గురించి మాట్లాడుతూ, "ఒక సినిమా వేడుకలో వరుణ్ కళ్లను చూసి ప్రేమలో పడ్డాను. ఆయన చాలా సపోర్టివ్‌గా ఉంటారు. మా మధ్య గొడవ వస్తే తను వాదిస్తాడు, నేను మౌనంగా ఉండిపోతాను. వరుణ్ లాంటి భర్త దొరకడం, మెగా కుటుంబంలోకి రావడం నా అదృష్టం" అని లావణ్య త్రిపాఠి తెలిపారు.




# మెగా158 కోసం చిరంజీవి హార్డ్ వర్క్



మెగాస్టార్ చిరంజీవి ఈ వయసులోనూ తన ఉత్సాహం, ఎనర్జీతో యువ హీరోలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం 'విశ్వంభర' వంటి భారీ సినిమాలో నటిస్తూనే, తన తదుపరి చిత్రం కోసం కూడా సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన జిమ్‌లో కఠినమైన వర్కౌట్లు చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకోగా, అది వైరల్ అవుతోంది. దర్శకుడు బాబీతో తన 158వ సినిమా చేస్తున్నట్లు చిరంజీవి ప్రకటించారు. మే 21న ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు తన ట్వీట్‌లో, "ప్రతిరోజూ పరిధులు దాటి పనిచేయడానికి దొరికే మరో అవకాశం. నా ప్రియమైన బాబీతో మరో గుర్తుండిపోయే ప్రయాణం కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని పేర్కొన్నారు. ఈ వీడియోలో చిరంజీవి తీవ్రంగా చెమటోడుస్తూ కసరత్తులు చేయడం ఆయన డెడికేషన్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి చవీవస్తు158 అనే వర్కింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ వచ్చిన సంగతి తెలిసిందే. దాంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రస్తుతం చిరంజీవి వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాలో నటిస్తున్నారు. ఆ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగానే మరో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆయన స్పీడ్ కు నిదర్శనమని అభిమానులు అంటున్నారు. ప్రస్తుతం ఈ వర్కౌట్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ, మెగాస్టార్ డెడికేషన్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది.

# రాకా అప్‌డేట్ : ఆకాశంలో అద్భుతం




అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న 'రాకా' సినిమాపై తెలుగు ప్రేక్షకుల్లోనే కాకుండా అన్ని భాషల ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉన్నాయి. అట్లీ గత చిత్రాల ఫలితం నేపథ్యంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ మరో వెయ్యి కోట్ల మూవీ ఖాయం అనే ధీమాతో ఉన్నారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై రాని స్క్రిప్ట్‌తో అట్లీ రాకా సినిమాను రూపొందిస్తున్నారని సమాచారం అందుతోంది. అల్లు అర్జున్ పుష్ప సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో రాకా సినిమాకు పాన్ ఇండియా రేంజ్‌లోనే కాకుండా ఓవర్సీస్‌లోనూ భారీగా బజ్ క్రియేట్ అయ్యింది. సినిమాకు ఇప్పటికే పెరిగిన బజ్ నేపథ్యంలో అన్ని ఏరియాల్లోనూ అత్యధిక ధరకు అమ్ముడు పోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో సినిమా గురించి వస్తున్న వార్తలు అంచనాలను మరింత పెంచుతున్నాయి. అట్లీ ఇప్పటి వరకు చేసిన ప్రతి సినిమాలోనూ ఒక మంచి సోషల్ మెసేజ్ పాయింట్‌ను అంతర్లీనంగా చెబుతూ వచ్చాడు. కనుక రాకా సినిమాలోనూ అలాంటి పాయింట్ ఉంటుందనే నమ్మకంతో అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన షూటింగ్ చకచక జరుగుతోంది. సినిమా షూటింగ్ పూర్తిగా ముంబైలో జరుగుతున్న కారణంగా చిన్న లీక్ కూడా ఉండటం లేదు. సినిమాలోని సీన్స్ కాదు కదా కనీసం చిన్న పిక్ కూడా బయటకు రాలేదు. లీక్ కాకుండా అట్లీ చాలా గట్టి చర్యలు తీసుకున్నాడు. సినిమా టైటిల్‌ను అధికారికంగా రివీల్ చేసే వరకు కూడా బయటకు పొక్క లేదు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో సినిమా గురించి షూటింగ్ సమయంలోనే వార్తలు, ఫోటోలు బయటకు వస్తున్నాయి. కానీ రాకా విషయంలో అలా జరగడం లేదు. ఇప్పటి వరకు సినిమా గురించి చిన్న లీక్ లేకపోవడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం.

# ఆ విషయాలు మీకు అనవసరం..!



తమిళనాడు ముఖ్యమంత్రిగా సూపర్ స్టార్ విజయ్ బాధ్యతలు తీసుకున్న తర్వాత మెయిన్ స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియా ఎక్కడ చూసినా ఆయన గురించి చర్చ చూస్తున్నాం. అదే సమయంలో ఆయనకు త్రిషతో ఉన్న రిలేషన్‌షిప్ గురించి కూడా ప్రముఖంగా చర్చ జరుగుతున్న విషయం తెల్సిందే. విజయ్ తన భార్యకు విడాకులు ఇవ్వనున్నారు. ఇప్పటికే ఇద్దరూ దూరంగా ఉంటున్నారు. త్రిషతో విజయ్ రిలేషన్‌షిప్ గురించి పుకార్లు పెద్ద ఎత్తున షికార్లు చేస్తున్నాయి. ఆ పుకార్లు నిజమే అన్నట్లుగా విజయ్ ప్రమాణస్వీకారంకు త్రిష హాజరు అయ్యింది. అంతే కాకుండా ఫలితాలు వెలువడుతున్న సమయంలోనే త్రిష నేరుగా విజయ్ ఇంటికి వెళ్లింది. ఈ మొత్తం వ్యవహారం చూస్తూ ఉంటే కచ్చితంగా విజయ్, త్రిష రిలేషన్‌లో ఉన్నారు, విడాకులు మంజూరు అయిన తర్వాత త్రిషను విజయ్ పెళ్లి చేసుకుంటాడు అనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ సమయంలో వారి గురించి మీడియా వారి ఫోకస్ మరీ ఎక్కువ అయ్యింది. విజయ్‌తో పరిచయం ఉన్న వారు, ఆయనతో వర్క్ చేసిన వారు మీడియా ముందుకు వస్తే చాలు త్రిష ప్రస్తావన తీసుకు వస్తున్నారు. విజయ్, త్రిష రిలేషన్‌లో ఉన్నారా అంటూ మీడియా వారు బయటి వారిని సైతం అడిగే వరకు పరిస్థితి వెళ్లింది. ఇటీవల హీరోయిన్ మాళవిక మోహనన్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా విజయ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ్ గురించి మాళవిక మోహనన్ పలు విషయాలను పంచుకుంది. ఆయనతో వర్క్ చేసిన అనుభవం ఉన్న కారణంగా, వర్క్ ఎక్స్‌పీరియన్స్‌ను షేర్ చేసుకుంది. విజయ్ గొప్ప వ్యక్తి అని, అతడు సీఎం కావడం ఆనందంగా ఉందని కూడా మాళవిక మోహనన్ చెప్పుకొచ్చింది. అప్పుడే ఆమెను త్రిష గురించి స్పందించాలంటూ ఒక మీడియా వ్యక్తి కోరడంతో అసహనం వ్యక్తం చేసింది.

# ఈఏపీసెట్--2026 ఫలితాల్లో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

కరీంనగర్, మే 17: ఈఏపీసెట్--2026 ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. కరీంనగర్ విద్యా చరిత్రలో కనీవినీ ఎరుగని ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ మరోసారి తన ప్రతిభను చాటిందని సంస్థ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. అగ్రికల్చర్ మరియు ఫార్మసీ విభాగంలో డి. రిత్విక్ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించి అత్యున్నత స్థానంలో నిలిచాడు. ఇంజనీరింగ్ విభాగంలో పి. చరణ్ 22వ ర్యాంకు సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. ఇతర ప్రతిభావంతులైన విద్యార్థుల్లో సీహెచ్. లక్ష్మీహసిని 74వ ర్యాంకు, నిదా 157వ ర్యాంకు, పి. అక్షయ 251వ ర్యాంకు, ఎల్. అర్యన్ రావు 252వ ర్యాంకు, మహ్మద్ హుస్సేన్ 272వ ర్యాంకు, వి. రుచిత 293వ ర్యాంకు, ఏ. నాగసింధు 330వ ర్యాంకు, బి. అభిఘ్న 430వ ర్యాంకు, వి. సుహాసిని 439వ ర్యాంకు, వి. శ్రేయస్ రెడ్డి 487వ ర్యాంకు, జై నయన్ 505వ ర్యాంకు, జి. చైత్ర 506వ ర్యాంకు సాధించారు. అలాగే బి. లిఖిత్ సాయి, ఎల్. అనంతసాయి, కె. అక్షిత, జి. లాస్యరెడ్డి, జి. హర్షిత, టి. హర్షిత, టీ. సహస్ర, జె. జస్రిత్స సాయి, డి. విశ్వతేజ, యం. సిరిమణి, సయ్యద్ మలాజొద్దీన్, షరిన్ ఫాతిమా, కె. ధనుష్, పి. చందన, యన్. జస్వంత్ సాయి, కె. అక్షయ, ఎల్. ప్రణయని, ఏన్. రత్నప్రకాశ్ తదితరులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి సంస్థకు కీర్తి తీసుకువచ్చారు. ఈ ఫలితాల్లో 32 మంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులు సాధించడం విశేషం. 57 మంది విద్యార్థులు రెండువేల లోపు, 88 మంది






మూడువేల లోపు, 127 మంది నాలుగువేల లోపు, 169 మంది ఐదువేల లోపు ర్యాంకులు సాధించినట్లు సంస్థ వెల్లడించింది. ఇటీవల ప్రకటించిన ఐఐటీ--జేఈఈ మెయిన్ ఫలితాల్లోనూ అల్ఫోర్స్ విద్యార్థులు చారిత్రాత్మక ఫలితాలు సాధించారని, 450 మంది విద్యార్థులు ఐఐటీ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించడం మరో ఘనత అని డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. పటిష్ట ప్రణాళిక, నాణ్యమైన బోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. రాబోయే ఐఐటీ అడ్వాన్స్‌డ్, నీట్ ఫలితాల్లో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈఏపీసెట్--2026లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.




## కరీంనగర్‌లో యూసీఎఫ్ అధికారుల సుడిగాలి పర్యటన

### ప్రతిపాదిత అభివృద్ధి ప్రాజెక్టులపై క్షేత్రస్థాయి పరిశీలన

**కరీంనగర్, మే 17:** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా అర్బన్ చాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) పథకానికి సంబంధించిన కేంద్ర బృందం ఆదివారం నగరంలో విస్తృతంగా పర్యటించింది. యూసీఎఫ్ స్కీం అధికారి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించి ప్రతిపాదిత అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగర సమగ్ర అభివృద్ధి నేపథ్యంలో విలీన గ్రామాల డివిజన్లైన రేకుర్తి, తీగలగుట్టపల్లి, ఆరేపల్లి, సీతారాంపూర్ తదితర ప్రాంతాల్లో అధికారులు పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో స్థానిక రహదారులు, అంతర్గత డ్రైనేజీలు, వరద నీటి కాలువలు, స్కైవాక్ నిర్మాణానికి ప్రతిపాదించిన ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. వర్షాకాలంలో ఎదురయ్యే వరద సమస్యలు, మురుగు నీటి పారుదల ఇబ్బందులపై ఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నగరంలోని డంపింగ్ యార్డును సందర్శించి పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ



పరిస్థితులను పరిశీలించారు. యూసీఎఫ్ పథకంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల స్థితిగతులను అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ట్రాఫిక్ నియంత్రణ, పాదచారుల భద్రత కోసం మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు నివారణకు డ్రైనేజీల పునరుద్ధరణ, నూతన కాలువల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై కేంద్ర బృందానికి నగరపాలక సంస్థ అధికారులు సమగ్ర వివరాలు అందించారు. ఈ పర్యటనలో ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈ దేవేందర్, ఏఈ సతీష్ తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వందో వసంత వేడుక...

### సకుంటుబ సపరివార సమేతంగా..



సైదాపూర్, జనతా న్యూస్ : సైదాపూర్ మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన మేడిశెట్టి వీరవ్వ వందో పుట్టిన రోజు వేడుకను ఆదివారం సకుటుంబ సపరివార సమేతంగా గ్రామంలో నిర్వహించారు . వీరవ్వకు అయిదురు కుమార్తెలు. ఈ వందేళ్ల వేడుకకు కూతుళ్లు, మనుమలు, మనుమరాళ్లు, ముని మనుమలు, ముని మనుమరాళ్లు హాజరయ్యారు. నాలుగుతరాలు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని వీరవ్వకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా వీరవ్వ మాట్లాడుతూ వందో పుట్టిన రోజును కుటుంబ సభ్యులంతా నిర్వహించడం సంతోషంగా ఉందని భావోద్వేగానికి లోనైంది. దేవుడు తనకు ఇచ్చిన ఓ వరం అని పేర్కొన్నారు. ఇప్పటికీ తన పనులు తానే చేసుకుంటానని వీరవ్వ వెల్లడించింది. పెరికపల్లి గ్రామంలోనే 100 సంవత్సరాలు ఉన్న ఒకే ఒక వ్యక్తి వీరవ్వ కావడం గమనార్హం.

## విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం

### బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కొరివి తిరుపతి ముదిరాజ్.



జనత న్యూస్ బెజ్జంకి : నీట్ ప్రశ్నపత్రం లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కష్టపడి చదివిన విద్యార్థులు పేపర్ లీకేజీ వల్ల నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కొరివి తిరుపతి ముదిరాజ్ ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రశ్నపత్రం లీకేజీ అయిందన్నారు. గతంలో జరిగిన తప్పిదంతో కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం రాలేదని దుయ్యబట్టారు. లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సాధ్యమైనంత తొందరలో మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

## అభినందన సభను విజయవంతం చేయాలి...

### గంప సంపత్ కుమార్ పిలుపు..



చిగురుమామిడి,జనత న్యూస్:మున్నూరుకాపు కులానికి గర్వకారణమైన ఆత్మీయ నాయకులు,ప్రజల అభిమానాన్ని చూరగొన్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం ద్వార నియామకం కావటం హర్షించదగ్గ విషయమని మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గంప సంపత్ కుమార్ తెలిపారు.ఆదివారం బొమ్మనపల్లిలో సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా కరీంనగర్ జిల్లా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ నగరంలోని ఇందిరా గార్డెన్స్ నందు ఘనమైన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఉదయం 10గంటలకు ఎన్టీఆర్ విగ్రహం నుండి భారీ స్వాగత ర్యాలీ ఉంటుందని చెప్పారు.కులాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడికి గౌరవ వందనం తెలియజేయడానికి,ఈ మహత్తర కార్యక్రమానికి మున్నూరుకాపు కుల పెద్దలు,యువజన నాయకులు,మహిళా నాయకురాళ్లు,కుల బంధువులందరూ ప్రతి గడప నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా గంప సంపత్ కుమార్ కోరారు.

## సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలి

### కార్యకర్తలే ప్రచారకర్తలుగా పనిచేయాలి : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూరు, మే 18: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి గ్రామస్థాయిలో ప్రజలకు వివరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్‌రావు అభినందన సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధనికులకు మాత్రమే ప్రాధాన్యత లభించిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంలో



కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. త్వరలో కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మాజీ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి కృషి వల్లే మానకొండూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైందని ఎమ్మెల్యే కొనియాడారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. నూతన మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని పాత్ర సమాజ నిర్మాణంలో కీలకం

## పదో తరగతి, ఇంటర్ టాపర్లకు ఘన సన్మానం



కరీంనగర్, మే 18: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమని అన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువుల స్థానమే గొప్పదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అన్నారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గుచూపిన తల్లిదండ్రులు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. విద్యార్థుల విజయాలు విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు నిదర్శనమని, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్, విద్యాశాఖ ఏడీ మాధవి, సెక్టోరల్ అధికారులు మిల్కురి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, దాసి శ్రీనివాస్, ఉమారాణి, మహేందర్, రవీందర్, డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య, ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొమ్మకల్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

## గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు



కరీంనగర్, మే 17: కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గౌడ సంఘ నాయకులు, సభ్యులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ గీత కుటుంబ సభ్యులపై పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి గౌడ బిడ్డ ఆయురారోగ్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పోచమ్మ బోనాల ద్వారా గ్రామంలోని గౌడ సభ్యులంతా ఐక్యతను చాటారని పేర్కొన్నారు. ఇదే ఐక్యతతో సమాజంలో పేద విద్యార్థులకు సహాయం చేయాలని, నిరుపేద గౌడ కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గౌడ కులస్తులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని సూచించారు. బైండ్ల పూజారుల పూజా కార్యక్రమాలు, డప్పు చప్పుళ్లు, ఆటపాటల మధ్య బోనాల వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడ్, మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి గోపాగోని నవీన్ గౌడ్, కరీంనగర్ మండల అధ్యక్షుడు బుస శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘ నాయకులు అంజయ్య గౌడ్, కత్తి మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

## విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట, మే 17: విద్యార్థులకు చదువుతో పాటు ధైర్యంగా నిలబడే స్వభావం, మానసిక--శారీరక సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు మంచి విలువలను అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వారం ప్రత్యేక అంశాలతో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఫలితాల కంటే విలువలతో కూడిన విద్య ముఖ్యమని పేర్కొన్నారు. పరీక్షల్లో కాపీలు కొట్టకుండా నిజాయితీగా చదివే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు ధైర్యం, కొత్త నైపుణ్యాలు, మానసిక స్థైర్యం, శారీరక దృఢత్వం వంటి అంశాలను పాఠశాలలు నేర్పిస్తాయని తెలిపారు. పదో తరగతిలో 97 శాతం ఫలితాలు రావడంలో విద్యార్థులు,

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అభినందించారు. చదువుతో పాటు క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహార పథకాన్ని కూడా అమలు చేయబోతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల చెక్కులు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ

## ధర్మదర్శనానికి మూడు, స్పెషల్ దర్శనానికి గంట సమయం

## ఆదివారం ఆలయ ఆదాయం రూ.52.63 లక్షలు







యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. సమ్మర్ సెలవులకు తోడు సండే హాలీడే కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. దీంతో స్వామివారి దర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. ఇక రద్దీ కారణంగా లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, బస్ బే ప్రాంగణం, దర్శన, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణం కోలాహలంగా మారాయి. కొండపైన వాహన పార్కింగ్ స్థలం నిండిపోవడంతో.. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కొండపైకి భక్తుల వాహనాలను ఆలయ అధికారులు నిలిపివేశారు. మరోవైపు ఎండల తీవ్రత దృష్ట్యా కొండపైన భక్తులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో.. ఎండలు భరించలేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక ఆలయంలో నిర్వహించిన స్వామివారి నిత్యకల్యాణంలో, సుదర్శన నారసింహ హోమం, బ్రహ్మోత్సవం పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఇక భక్తులు జరిపిన పలు రకాల పూజలు నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.52,63,697 ఆదాయం సమకూరింది. అత్యధికంగా ప్రసాద విక్రయం ద్వారా రూ.18,53,200, వీఐపీ దర్శన టికెట్ల ద్వారా రూ.9,26,700, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.7.24 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# 23న గుట్టలో సీఎం చేతుల మీదుగా వేద పాఠశాలకు భూమి పూజ

## మే 23న కంచి పీఠాధిపతుల దివ్య ఆశీస్సులతో వేడుక



యాదగిరిగుట్ట : తెలంగాణ ఆధ్యాత్మిక ముఖచిత్రంలో మైలురాయిగా నిలిచే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన వేద పాఠశాల భూమి పూజ మహోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యాదాద్రి టెంపుల్ సిటీ ప్రాంగణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈ వేద పాఠశాల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాల యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యల ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు, అర్చక బృందం కలిసి అధికారికంగా ఆహ్వానించారు. దేవాదా య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వి. హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి (EO) భవాని శంకర్ లు సీఎంకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

### స్వామివారి ఆశీర్వచనం - లడ్డూ ప్రసాద వితరణ

ఈ సందర్భంగా యాదాద్రి క్షేత్ర వేద పండితులు, ప్రధాన అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రపుష్పాలతో ఘనంగా వేద ఆశీర్వచనం చేశారు. దేవస్థాన ఈఓ భవాని శంకర్ గారు ముఖ్యమంత్రికి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలను, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి శేషవస్త్రంతో సత్కరించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com